జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 9 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6

## రామయ్యను దర్శించుకున్న దేవాదాయశాఖ కమీషనర్

–లడ్డూ, పులిహోర తయారీ కేంద్రం, షెడ్డు పరిశీలన



**భద్రాచలం, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి)**

భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామివారిని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఈ శ్రీధర్ ఆదివారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ అర్చకులు మేళతాళాలు, పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ధ్వజ స్తంభం వద్ద పూజలు నిర్వహించిన ఆయనకు

మిగతా 2లో...



2 లో..

# జోరుగా...
# రేషన్ బియ్యం మాఫియా

**ఆగని దందా,**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**రాత్రి 11 అయితే కేటుగాళ్ల హవా**

పిడిఎస్ బియ్యం కేటుగాళ్ల హవా ప్రభుత్వం పేదలకు ఆహార కొరత లేకుండా ఉండడం కోసం ప్రతి నెల రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్ ద్వారా పేద ప్రజలకు అందిస్తుంది. కొందరు డీలర్లు అక్రమంగా పిడిఎస్ బియ్యం దందాకి పాల్పడుతున్నారని, పేద ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించి ఎక్కువ ధరకు బియ్యాన్ని విక్రయించి లాభాలు గడిస్తున్నారని సమాచారం. గతంలో రేషన్ దందా బడా బాబుల కనుసనల్లో నడిచేది. ఇప్పుడు డీలర్ ఆధ్వర్యంలో నడుస్తుందని సమాచారం.

◆ అశ్వాపురం, ప్రజాజ్యోతి

## సహజ వనరులతో ఇటుకలు తయారుచేసి అందమైన కట్టడాలు నిర్మించుకోవచ్చు

-కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి):**

గ్రామంలో దొరికే సహజ వనరులు మట్టి, సున్నం, సిమెంటు కలిపి తయారుచేసిన ఇటుకలతో అవసరమైన హంగులతో ఇంటిని మొదలుకుని అందమైన కట్టడాలు నిర్మించుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం ఐటీడీఏ ప్రాంగణంలో వైటీసీలో మట్టితో సాంప్రదాయ కట్టడాలు, గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో పర్యావరణానికి అనుకూలంగా మంచి మన్నిక కలిగిన నిర్మాణాల కోసం తయారుచేస్తున్న మట్టి ఇటుకలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన గ్రామాల్లో ఇంటి నిర్మాణాలు కూడా పాతకాలపు కట్టడాలు తక్కువ పెట్టుబడితో పర్యావరణానికి హాని కలిగించకుండా మట్టితో అందమైన నివాసగృహాలు నిర్మించుకుని జీవనాధారం సాగిస్తే ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవని పదికాలాల పాటు జీవించవచ్చన్నారు. మట్టితో ఇండ్లు, టాయిలెట్లు, బాత్రూమ్లు, అంగన్వాడీ సెంటర్లు ప్రతిదీ ఇష్టమైన

మిగతా 2లో...

## కన్నులపండువగా రామయ్య నిత్య కల్యాణం



**భద్రాచలం, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, అరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకారమండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# పల్లె ప్రగతితోనే..
# దేశ అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**

- పలు గ్రామాల్లో సిసి రోడ్లు శంకుస్థాపన,
- మారుమూల ప్రాంతాలను సైతం పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందాలి
- పెద్ద ఎత్తున తరలిన కాంగ్రెస్ శ్రేణులు
- ఆర్లపేట మాజీ సర్పంచ్ ఈసాల ఉపేందర్ మాతృమూర్తి దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే దంపతులు
- అభిమాన నాయకుడికి అడుగడుగునా పూల వర్షం కురిపించిన ఏజెన్సీ ప్రాంత ప్రజలు



2లో...

## రామయ్యను దర్శించుకున్న దేవాదాయశాఖ కమీషనర్



(మొదటి పేజీ తరువాయి...)

ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలైన లక్ష్మీతాయారు. అభయాంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు ఆలయ విశిష్టతను వివరించారు.

### లడ్డూ, పులిహోర తయారీ కేంద్రం పరిశీలన

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఎండోమెంట్ కమీషనర్ శ్రీధర్ ఈవో రమాదేవితో కలిసి ఆలయ పరిసరాలు పరిశీలించారు. అనంతరం లడ్డూ, పులిహోర తయారీకేంద్రాన్ని సందర్శించి ప్రసాదాలు నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం మిథిలా స్టేడియంలో నూతనంగా నిర్మిస్తున్న షెడ్డును కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోతో పాటు ఈఈ రవీందర్, ఏఈవో శ్రావణ్ కుమార్, ఏవో భవానీ రామకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ సాయిబాబా, ఆలయ స్థానాచార్యులు స్థలశాయి, అర్చకులు, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సహజ వనరులతో ఇటుకలు తయారుచేసి అందమైన కట్టడాలు నిర్మించుకోవచ్చు

(మొదటి పేజీ తరువాయి...)

పద్ధతిలో నిర్మించుకోవచ్చని, వీటి నిర్మాణాలకు అంత ఖర్చుఏమీ ఉండదని, సహజంగా గ్రామంలో దొరికే సహజవనరులు, చెరువులు, వాగులు, సెలయేళ్లు పరిసరాల్లో రాళ్లు లభ్యమవుతాయని, వంట పొలాల్లో మట్టి దొరుకుతుందని, ఇటుకల తయారీకి బొచ్చలమట్టి, ఒక బొచ్చ సిమెంటు, ఒక కిలో తెల్లసిమెంటు కలిపి కావాల్సిన సైజులో ఇటుకలు తయారుచేసుకుని వెదురు కర్రలతో అందమైన రీతిలో ఇంటి నిర్మాణాలు తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో పూర్తిచేసుకోవచ్చన్నారు. ఇటుకల తయారీకి గతంలో కొందరికి శిక్షణ ఇచ్చామని, శిక్షణతీసుకున్న గిరిజులు వారి వారి గ్రామాల్లో అవగాహన కల్పించి మట్టి ఇటుకల తయారీకి ముందుకొస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో శ్రీనివాస్, ట్రైబల్ మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ట్రైబల్ మ్యూజియంను సందర్శించిన కలెక్టర్..

ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం సందర్శించారు. మ్యూజియంలో నిర్మాణం చేపడుతున్న గడ్డి ఇండ్లను, టూరిస్టులకు ఆదివాసీ వంటకాలు, కోయ కల్చర్కు సంబంధించిన వస్తువులు అందించే స్టాల్స్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయాలని, ప్రధానంగా ట్రైబల్ కల్చర్ ఉట్టిపడేలా అన్నిహంగులతో తయారుచేయాలన్నారు. బొజ్జిగుప్ప, నారాయణరావుపేటలో ప్రతి పాతకాలం ఇంటికి సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించి చిత్రాలు పెయింటింగ్ ద్వారా చేయించాలన్నారు గిరిజనులు, అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో డేవిడారాజ్, డీఈ హరీష్, డీఎస్వో ప్రభాకర్రావు, ఈవో శ్రీనివాస్, ఆర్ఐలు వెంకటేశ్వర్లు, నర్సింహారావు, పంచాయతీ కార్యదర్శులు స్రవంతి, సురేందర్, ఏపీఎం హేమంతిని, ఏపీఎం హెచ్ఎర్డె నాగేశ్వరరావు, శ్రావణ్ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం మాఫియా

**అశ్వాపురం, డిసెంబర్ 8, ప్రజాజ్యోతి**

మండలంలో పిడిఎస్ బియ్యం కేటుగాళ్ల హవా ప్రభుత్వం పేదలకు ఆహార కొరత లేకుండా ఉండడం కోసం ప్రతి నెల రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్ ద్వారా పేద ప్రజలకు అందిస్తుంది.కొందరు డీలర్లు అక్రమంగా పిడిఎస్ బియ్యం దందాకి పాల్పడుతున్నారని, పేద ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించి ఎక్కువ ధరకు బియ్యాన్ని విక్రయించిలాభాలు గడిస్తున్నారని సమాచారం. గతంలో రేషన్ దందా బడా బాబుల కనుసనల్లో నడిచేది. ఇప్పుడు డీలర్ ఆధ్వర్యంలో నడుస్తుందని సమాచారం. ఈ దందా అంతా మండల పరిధిలో జరుగుతుందని సమాచారం. రాత్రి 11 అయితే క్వింటాల్ క్వింటాలుగా పిడిఎఫ్ బియ్యం విచ్చలవిడిగా తరలిస్తున్నారని తెలిసి కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు ఈ దందా మండలంలోమూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుందని అధికారులకు ముడుపులు మూడుతున్నాయని వాపోతున్న మండల ప్రజలు.ప్రభుత్వం ప్రజలకు అందించే రేషన్ బియ్యం సివిల్ సప్లై అధికారుల ద్వారా బియ్యాన్ని పంపిణీ చేస్తారు. సివిల్ సప్లై అధికారులు ఆ రేషన్ షాపుల కార్డులను బట్టి ఏ షాప్ కి రేషన్ బియ్యం ఎంత అందించాలో ఆ షాపుకి గోడంలో బియ్యాన్ని కాంటా వెసి లారీల ద్వారా డీలర్లకు పంపుతారు. రేషన్ కార్డు ఉన్నవాళ్ల అందరికీ రేషన్ బియ్యం అందజేయాలి. కొద్దిమంది తీసుకపోకపోవడం, కొంతమంది తినలేక డీలర్ దగ్గర 8 నుంచి 12 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారని సమాచారం. ఈ రేషన్ బియ్యం దందాలో అధికారుల హస్తం కూడా ఉన్నట్లు వినికిడి. రాత్రివేళ పెట్రోలియం నిర్వహిస్తున్న పోలీసులకు ఈ అక్రమ దందా బియ్యం వాహనాల ద్వారా ఆటోల ద్వారా బొలోరోల ద్వారా వెళ్తున్న కనిపించడం లేదా? అని స్థానిక ప్రజలు అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ బియ్యం దందా రోడ్డు శివారులో ఉన్న ఇల్లులను అడ్డాలుగా చేసుకొని అక్కడ నుంచి రాత్రివేళ సమయంలో మ్యాజికులు, బొలోరాలు, ఆటోల ద్వారా రైసు మిల్లులకు తరలిస్తున్నారని మండలంలో ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ దందా కి ముగింపు ఇస్తారని పేద ప్రజల కడుపుకొట్టకుండా బియ్యం వాళ్ళకు అందేలా చూడాలని కోరుకుంటున్న మండల ప్రజలు.

## పల్లె ప్రగతితోనే..

# దేశ అభివృద్ధి సాధ్యం

**టేకులపల్లి, డిసెంబర్ 8, ప్రజాజ్యోతి:**



టేకులపల్లి మండలంలో పలు గ్రామాలలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృతంగా పర్యటించి సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన అభివృద్ధి పనులను ప్రారంభించారు.మండలంలోని 11 పంచాయతీలలో రూ .1.63 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల పనులకు ఆయన శంకుస్థాపన నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆయన గుత్తేదారులను ఆదేశించారు. పాత తడికలపూడి, స్టేషన్ తడికలపూడి ,ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, సులానగర్, చింతలంక, తొమ్మిదో మైలు తండా, బేతంపూడి, సామ్య తండా, బోడు, పాతర్లగడ్డ,బండవారిగుంపు,మొక్కంపాడు, తదితర గ్రామ పంచాయతీలలో రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ తో పాటు , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాలలో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది అదేవిధంగా రానున్న రోజుల్లో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు , ఇందిరమ్మ ఇల్లు , పింఛన్లు అందజేస్తామన్నారు.పల్లెప్రగతితోనే దేశాభివృద్ధి సాధ్యమని మారుమూల ప్రాంతాలను సైతం పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందాలి అన్నారు.గ్రామస్తుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, స్పెషల్ ఆఫీసర్ ముత్తయ్య , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, మాజీ ఎంపీపీ బానోత్ మౌనిక, బానోత్ శంకర్ ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇది గణేష్, ఇస్లావత్ రెడ్యా నాయక్, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు, పోషాలు, రెడ్యానాయక్, లక్కినేని శ్యామ్, నర్సింగ్ లక్ష్మయ్య, సుదీప్, సర్దార్, బానోత్ రవి, కోరం హనుమంతు, బేగం, సరిరాం,బొడ్డు అశోక్,శివాజి,ఉదయ్,రావూరి సతీష్, చందర్ సింగ్, ఈశ్వర్, పవన్, గణేష్ ఇతర నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ఘనంగా సాయిబాబా రథోత్సవం

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 8(ప్రజాజ్యోతి )**



భద్రాచలం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయి మాలదారులచే రథోత్సవం శ్రీ సాయిబాబా మందిరము లో ఆదివారం కన్నుల పండగల వైభవంగా సాయినామస్మరణంతో సాగింది. బాబా ఆలయం నుండి ఊరేగింపుగా బాణసంచాతో గోదావరికి బాబా వారి ఉత్సవమూర్తిని తీసుకువెళ్లి గోదావరిలో చక్రస్థానం, అభిషేకం చేయించి మరల ఆలయానికి తీసుకువచ్చారు. బాబా మాల ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో సాయి నామ జపం చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం అనంతరం సాయిబాబా మాల వేసుకునే భక్తుల ప్రత్యేక ఊరేగింపు ఒంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం తో పాటు మాల ధరించిన బాబా భక్తులకు నిత్య అన్నదాన అవకాశాన్ని కూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్ సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి వినతిపత్రం

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి )**

భద్రాచలం పట్టణంలో నివసిస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ.... భద్రాచల పట్టణంలో అనేక సంవత్సరాలుగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలు సొంత ఇల్లు లేక అనేక సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో జీవనానికి కొనసాగిస్తున్నారని అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వంలో పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు దక్కుతాయని ఆశతో ఉన్నవారికి నిరాశ మిగిలిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన పేదల సొంతింటి కల నెరవేరుతుందని అనుకునే లోపే మరల భంగపాటు జరిగిందని ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో మనుబోతుల చెరువు ప్రాంతంలో నిరుపేదలు తాత్కాలిక గుడిసెలు ఏర్పాటు చేసుకున్నప్పుడు అప్పటి తహసిల్దార్ గారు ఆర్డీవో గారు ఇచ్చిన హామీలను కూడా పట్టించుకోవడం అనేది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. పేదలు తమకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని అమర నిరాహార దీక్ష చేసిన సందర్భంలో అప్పటి ఆర్డీవోతో మందకృష్ణ మాదిగ ఫోన్ ద్వారా వివరణ అడగడంతో సొంతిల్లు లేని నీరు పేదలకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన వారికి ఇవ్వకుండా వేరే వారికి ఇవ్వడంతో గతంలో ఎమ్మార్వో ఆర్డీవో మాకు ఇచ్చిన హామీలనునెరవేర్చాలని,భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకి వినతి పత్రం అందించడం జరిగింది అని తెలిపారు. ఉంటానికి ఇంటి స్థలం లేక అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నామని, ఇందిరమ్మ పథకం సొంత స్థలం ఉన్నవాళ్ళకి వర్తిస్తుందని,సొంత స్థలం లేని మాలాంటి వాళ్ళ పరిస్థితి ఏంటని మొరపెట్టుకోవడం జరిగిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే , కాంగ్రెస్ ప్రభుత్వం సొంత స్థలం లేనటువంటి మాలాంటి నిరుపేదలకు స్థలం ఇప్పించి, ఇందిరమ్మ ఇల్లు వర్తింపచేయాలని విజ్ఞప్తి చేశారు. మాదిగ మహిళ సమైఖ్య జిల్లా ఉపధ్యక్షులు కొప్పుల నాగమణి, జిల్లా కార్యదర్శి గడ్డల కృష్ణ వేణి, మహాజన మహిళ సమైఖ్య జిల్లా ఉపధ్యక్షురాలు కుంచర్ల కుమారి, మండల నాయకులు ఉషా రాణి,దుబ్బికుంట మేరీ,పెద్దింటి లలిత కుమారి, రావుల నిర్మలమ్మ,కోట కల్యాణి,స్వాతి,పార్వతి,రహీమా,కృష్ణ వేణి,సాయి లక్ష్మి, పాల్గొన్నారు.



# కల్తీ నర్సయ్య చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వితరణ



**ఇల్లందు, డిసెంబర్ 8, ప్రజాజ్యోతి:**

కల్తీ నర్సయ్య చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఎల్లాపురం గ్రామంలో జోగ పొట్టెమ్మ కుటుంబానికి డా. చీమల కోటేశ్వరమ్మ బియ్యం, నిత్యావసర సరుకులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కల్తీ నర్సమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు డా. చీమల కోటేశ్వరమ్మ మాట్లాడుతూ నిరుపేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి తమ వంతు సాయం చేస్తానని పేర్కొన్నారు. తన తండ్రి పుట్టిన ఊరిలో సేవ చేయడం అదృష్టమన్నారు. నిత్యకష్టాల్లో ఉండే ప్రజలకు కల్తీ నర్సయ్య చారిట్రబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కల్తీ గంగరాజు, మాడె రామ కోటేష్, కల్తీ వసంత కుమారి, పుల్సం రవి కుమార్, ఎల్లాపురం గ్రామస్తులు మోకాళ్ళ కృష్ణ, పొడుగు నరసింహారావు, కుంజా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి సుస్తరితకు తోడ్పాటు అందించాలి



**చంద్రుగొండ, డిసెంబర్ 8( ప్రజాజ్యోతి ):**

దేశంలో శాంతి సుస్థిరతకు తోడ్పాటు అందించాలని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు ఖలీదు ముబసిరూస్ తెలిపారు. ఆదివారం సందర్భంగా మండల జమాత్ సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో అశాంతిని తొలగించి శాంతి కు తోడ్పాటు అందించాలని జమాత్ సభ్యులను కార్యకర్తలను సానుభూతిపరులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఫారుక్ యాజిడాని, జిల్లా ఉపాధ్యక్షులు షరీఫ్, మండల అధ్యక్షులు ఎండి షబ్బీర్ హుస్సేన్, జమాత్ సభ్యులు మౌలాలి, మస్తాన్, అష్రఫ్ ,మూర్తుజ, నాగులు మీరా ,రబ్బాని, అల్తాఫ్ ,ఆసిఫ్ పాషా, సయ్యద్ హుస్సేన్లు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

## సమగ్ర శిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్

**టేకులపల్లి, డిసెంబర్ 08, ప్రజాజ్యోతి:**

సమగ్ర శిక్షా ఉద్యోగులు గత మూడు రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద గల ధర్నా చౌక్ లో చేస్తున్న రిలే నిరసన దీక్షలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ పాల్గొని వారికి మద్దతును, సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షా అభియాన్ లో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క సర్వీసును రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వెంటనే క్రమబద్ధీకరించి మాట నిలుపుకోవాలని,ఈ లోగా వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని,వారి యొక్క ప్రధాన డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు వారి యొక్క పూర్తి సమయాన్ని ఉద్యోగ విధులకే కేటాయిస్తూ,రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తూ,రాష్ట్ర విద్యాశాఖ పథకాలు సజావుగా అమలు కావడంలో సహకరిస్తున్న,కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయినిలు ఆ పాఠశాలల్లోని విద్యార్థినీలకు నాణ్యమైన విద్యనందిస్తూ 24 గంటలు పనిచేస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించడంలో,పాఠశాల విద్యా బలోపేతంలో తమ వంతు పాత్రను పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని,హెల్త్ కార్డులు జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ దీక్షా శిబిరంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాద్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా ఎస్ఎస్సి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్ భూక్య,ప్రధాన కార్యదర్శి చందు భట్టు,వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సిద్దు,ముఖ్య సలహాదారు వనమా సురేష్,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.



# గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యం

## గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలి

## సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ నాయక్ నియామకం

**పాల్వంచ,డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి ):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణంలో ప్రతాప్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా గుగులోత్ భద్రు నాయక్ పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావట్ శ్రీనివాస్ నాయక్ మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ గోపి రాథోడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా బానోత్ శ్రీనివాస్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు,గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యమని అన్నారు ముఖ్యంగా గిరిజన రక్షణ చట్టాలైన 1/59,1/70, పీసా చట్టాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు,ఏజెన్సీ ప్రాంతాలలో పూర్తి హక్కుల గిరిజనులకు దక్కేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందించాలని అన్నారు ప్రతి గిరిజన బిడ్డ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సేవాలాల్ సేన నిరంతరం పోరాటం చేస్తుందని,అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఆంగోత్ నగేష్ నాయక్ జిల్లా నాయకులు ప్రతాప్ నాయక్,శ్రీకాంత్ నాయక్,బానోత్ వీరేందర్ కుమార్,నునవత్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నీళ్లకై పాదయాత్ర

## సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించాలి.

## గిరిజన ప్రాంతాల వ్యవసాయ అభివృద్ధికై జీవో నెంబర్ 3 ను పునరుద్ధించాలి.



**టేకులపల్లి,డిసెంబర్ 08,ప్రజాజ్యోతి**

గోదావరి నీళ్లకై సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు మరణించాలని డిమాండ్ చేస్తూ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఇల్లందు నుంచి భద్రాచలం కు చేపట్టిన పాదయాత్ర ఆదివారం టేకులపల్లి చేరుకుంది. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాలోత్ శివనాయక్ మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. నీటి వసతి అందుబాటులో లేక చాలామంది రైతన్నలు వర్షం మీద ఆధారపడి పండించే పంటలను గిరిజన రైతులు సాగు చేస్తున్నారు. ఇట్టి రైతులను సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లను అందించి గిరిజన రైతులను వ్యవసాయం రూపంలో అభివృద్ధి చెందేలా చేయాలని గిరిజన అభివృద్ధి కోసం ఈ పాదయాత్ర చేస్తున్నామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్లను , నీటి సదుపాయం లేని ప్రాంతాలకు అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని ఈ పాదయాత్రలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ తెలిపారు. 5 వ, 6 వ షెడ్యూల్ గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 3 ను పునరుద్ధించి చట్టబద్ధత కల్పించి 100% ఏజెన్సీ గిరిజనులకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఘంటసాల- కొత్వాల

*పాల్వంచ, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):*



తనగానమాధుర్యంతోతెలుగుఖ్యాతిని జాతీయంగా,అంతర్జాతీయంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఘంటసాల అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,గాన గంధర్వుడు కీర్తి శేషులు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా పాల్వంచ మున్సిపల్ ఆఫీస్ రోడ్ లో ఖాసీం మెగా ఈవెంట్స్,శ్రీ వెంకటేశ్వర కళా నాట్య మండలి ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు నిర్వహించారు,ఈ సందర్భంగా ఘంటసాల చిత్రపటానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఘంటసాల గాన లహరి నిర్వహించారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూతెలుగుజాతిజీవించి ఉన్నంత వరకు గుర్తించుకోవలసిన గొప్ప వ్యక్తి ఘంటసాల అని కొనియాడారు,భారతీయులందరు పవిత్రం భావించే భగవద్గీత ను గేయరూపంలో పాడి,అందరి అభిమానాన్ని,చూరగొన్నారన్నారు,తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని కొత్వాల అన్నారు,ఈ సందర్భంగా కొత్వాల గాయకులను సన్మానించారు,ఈ కార్యక్రమాన్ని కళా కారులు SK ఖాసీం,స్కైబాషా,సైదులు నిర్వహించగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,లీడీఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్,కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కె ఆచార్యులు, మెలిగ మహేష్,కందుకూరి రాము, వెంకటేశ్వర్లు,కాపా శ్రీను,డిష్ నాగేశ్వర రావు,బండి నాగరాజు, మహబూబ్,వీరమల్లు గణేష్,గొడ్ల మోహన్ రావు,పాకలపాటి రోశయ్యచౌదరీ,సాంబయ్య, శ్రీపాద సత్యనారాయణ,గంధం నర్సింహారావవు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీసీలు ఎంత శాతం ఉన్నారో మాకంత వాటా ఇవ్వాల్సిందే



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి )*

రాష్ట్రంలో బీసీలు ఎంత శాతం ఉన్నారో మాకంత వాటా ఇవ్వాల్సిందేనని బీసీ సంఘం నాయకులు కడియం రామాచారి,తాళ్ల రవికుమార్, బండ నాగేశ్వర రావు, అనుకోజు నరసింహ చారి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గోల్డ్ స్మిత్ కాలనీలోని వీరబ్రహ్మంగారి కళ్యాణమండపంలో జరిగిన బిసిఐక్యవేదిక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఈ 75 సంవత్సరాలనుండి బీసీలకు తీవ్రంగా అన్యాయం జరిగిందని,ఇప్పుడు బీసీ లు చైతన్యం అయ్యారని వచ్చే ఎన్నికల్లో బిసిలకు రాజకీయ పార్టీలు సరియైన ప్రాధాన్యత ఇవ్వని పార్టీలు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ డబ్ల్యూ ఎస్ స్కీంను వెంటనే తొలిగిచాలని ధీనివల్ల బీసీ బిడ్డలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో బీసీ ఐక్యవేదిక బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కమిటీ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు బోలిశెట్టి రంగారావు, కోపనాటి శాంతా రావు, కొమ్మనాపల్లి రమణ,ఏకుల రామచంద్రరావు, ఆనుమల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన కొత్తగూడెం విద్యార్థులు

### రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో కొత్తగూడెం కి 4 పతకాలు



*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 8, ప్రజాజ్యోతి*

తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో కొత్తగూడెం విద్యార్థులు ప్రతిభ చాటారు. శని,ఆదివారాల్లో భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన ఈత పోటీల్లో కొత్తగూడెం నవభారత్ పాఠశాలకు చెందిన కొట్టె సాయి శ్రీ వాత్సవ్ కు బ్యాక్ స్ట్రోక్ 200 మీటర్ల , బ్రెస్ట్ స్ట్రోక్ 200 మీటర్ ల విభాగంలో 2 కాంస్య పతకాలు,బండారి. నాగ చైతన్య బటర్ఫ్లై 200 మీటర్ల విభాగంలో ఒక కాంస్య పతకం సాధించారు. సెంట్ జోసెఫ్ పాఠశాలకు చెందిన చత్రపతి నాథ్ కు బటర్ఫ్లై విభాగంలో 200 మీటర్స్ పోటీలో రజతపతకం సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను నవభారత్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.వీ.ఎస్ రెడ్డి, సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి,సి ఈ ఆర్ క్లబ్ స్విమ్మింగ్ పూల్ కోచులు హనుమంత రాజు,శామ్యూల్ ,సంధ్య,రాంబాబు సామంత్ లు విద్యార్థులను అభినందించారు.

## నూతన జియంకు ఘన సన్మానం



*ఇల్లందు, డిసెంబర్ 8, ప్రజాజ్యోతి:*

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నూతన జియం వీసం కృష్ణయ్యను ఆదివారం ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్యలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన జేకె ఓసి బొగ్గు తీసే పనులు సింగరేణి ద్వారా చేపట్టాలని కోరారు. ఇల్లందు మనుగడకు కృషి చేయాలన్నారు. ఓసి నిర్వాసితులకు మెరుగైన పరిహారం చెల్లించాలని, నూతన ఇండ్లు నిర్మించుకోవడానికి ప్లాట్లు ఇవ్వాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి సక్రమంగా అందరికీ అందేలా కృషి చేయాలని కోరారు. ఇల్లందు ఏరియాలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచి సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, క్లర్కల్ స్టాఫ్ నాయకులు షేక్ ముస్తఫా, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, టిజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు లచ్చిరామ్, పి. యుగేందర్, నూనె శ్రీనివాస్, బొల్లేద్దుల శ్రీనివాస్, చిక్కా శ్రీనివాస్, తిరుమల రావు, సిద్దార్థ, పాపారావు, బానొత్ బాలాజీ, దాట్ల శ్రీకాంత్, మోషీన్ అహ్మద్, చాంద్ పాష, జక్కుల శ్రీనివాస్, భూషణం, షబ్బీర్, తిరుపతి, బట్టురవి, మోగారాజ్, అనిత, చెరుకు సారయ్య, అబ్దుల్ గఫార్, కాంట్రాక్టు వర్కర్స్ కనక తార, ఎం. శ్రీనివాస్, తరుణ్, రవిశంకర్, దాట్ల సుమన్, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా రగ్ జోళ్ యాత్ర



*టేకులపల్లి, డిసెంబర్ 08, ప్రజాజ్యోతి:*

టేకులపల్లి మండల కేంద్రంలో సేవాఘడ్ లో ఘనంగా ప్రజా రగ్ జోళ్ యాత్ర ప్రారంభం సభ జిల్లా అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సేవాలాల్ దీక్ష గురువు శ్రీశ్రీ ప్రేమ్ సింగ్ మహారాజ్ అలాగే మహాసంగ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీశ్రీ రమేష్ మహారాజ్ హాజరై యాత్ర ప్రారంభించి సభ్యులను ఆశీర్వదించారు.యాత్రలో పాల్గొన్న వ్యక్తులు సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు భూక్య చినబాబు నాయక్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 15 కోట్ల బంజారాలు మాట్లాడే భాష బోర్ బోలిని భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి అధికారికంగా భాషగా గుర్తించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను సేవాలాల్ సేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధరావత్ ప్రేమ్చంద్, రఘురాం రాథోడ్,రేఖ నాయక్,రవి నాయక్,రవి రాథోడ్,వెంకటేష్ నాయక్,శ్రీను నాయక్,నాగరాజు నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి

### –రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

*పాల్వంచ,డిసెంబర్08(ప్రజాజ్యోతి ):*



తెలంగాణాలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభ్యర్థులను గెలిపించి,తమ సత్తా చాటాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో యూత్ కాంగ్రెస్ కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కొంతమంది కమిటీ సభ్యులు కొత్వాల ను కలవగా, ఆయన వారిని శాలువా,బొకేలతో సన్మానించారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కృషివలనే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో విజయదుందుభి మోగించిని అధికారంలోకి వచ్చిందన్నారు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను వివరించి, ప్రజలను పార్టీ వైపు మళ్లించాలని కొత్వాల వారిని కోరారు,సందర్భంగా నూతనంగా ఎన్నికైన వీరమల్లు గణేష్, మెలిగ మహేష్, బండి నాగరాజు లను సన్మానించారు,ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య,లీడీఎమ్ కోఆర్డినేటర్ బద్ది కిషోర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు బాశెట్టి సోమయ్య,నూనావత్ సుమన్ నాయక్,అజ్మీరా హుస్సేన్, ఇమ్రాన్,వెంకటేశ్వర్లు,కందుకూరి రాము, డిష్ నాగేశ్వరరావు,కాపా శ్రీను,సూర్య కిరణ్,తదితరులు పాల్గొన్నారు.


## మోట్లగూడెం గ్రామాని సందర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్

*టేకులపల్లి, డిసెంబర్08,ప్రజాజ్యోతి*



టేకులపల్లి మండలం బర్లగూడెం పంచాయతీ మోట్లగూడెం గ్రామాన్ని సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కోరం సురేందర్ గ్రామంలో సమస్యలను ఉన్నాయి అని వారి దృష్టికి తీసుకోని వచ్చన ప్రజల కోరిన రోడ్డు, బోరు మోటర్ అత్యవసరమని గ్రామస్తులు అంటే 24 గంటల్లో మోటర్ ఏర్పాటు చేయిస్తామని రోడ్డు సమస్య గౌరవ ఎమ్మెల్యే తో చర్చించి అతి త్వరలోనే మంజూరు చేయించే విధంగా కృషి చేస్తామని కోరం సురేందర్ హామీ ఇవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈది గణేష్, సర్దార్, బానోతు రవి,పోషాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దమ్మపేట మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం





**దమ్మపేట,డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి);** దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా వాసం రాణి , వైస్ చైర్మన్ గా కణితి సత్యనారాయణలతో పాటు నూతనంగా నియమితులైన డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం దమ్మపేట మార్కెట్ యార్డులో జరిగింది. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జారే మాట్లాడుతూ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైనవారు సమిష్టికృషి చేసి రైతులకు ఎటువంటి అసౌకర్యం ల లేకుండా తగిన సదుపాయాలు కల్పించి వారి మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ అధికారి నరేందర్, దమ్మపేట మార్కెట్ కమిటీ కార్యదర్శి రాములు నాయక్ , మార్కెట్ కమిటీ సిబ్బంది, ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత పూజారికి ఎమ్మెల్యే సత్కారం



**భద్రాచలం, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి ):** పోకలదమ్మక్క భక్తకన్నప్ప, శబరిమాతలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గుర్తించాలని రాష్ట్ర పర్యటన చేస్తున్న వరంగల్ దువ్వాడ మండలం ముదునూరు గ్రామానికి చెందిన దళిత పూజారి గాదెపాక రాములు ఆదివారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకున్నారు. కాలినడకన భద్రాద్రి వచ్చిన ఆయనకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు క్యాంపు కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా రాములు గత 30 ఏళ్లుగా ఆధ్యాత్మిక విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి హిందూ ధార్మిక కార్యక్రమాలను నెలకొల్పాలని పోరాటం చేసినట్లు, ఈ మేరకు ఈ పర్యటన సాగినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, డిసెంబర్ 8ప్రజాజ్యోతి:** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

# గుర్తు తెలియని పురుగుల మందు తాగిన వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు మృతి

**కొత్తగూడెం కలెక్టరేట్ డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి )** మండల పరిధి లోని నాగారం కాలనీ, ప్రభాత్ నగర్ గ్రామాలకు చెందిన ఇరువురు గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఆదివారం చోటు చేసుకున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు రూరల్ పోలీసుల కథనం మేరకు ఈ విదంగా ఉన్నాయి. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నాగారం కాలనీ గ్రామానికి చెందిన మృతుడు భూక్యా వీరు (40) అనే వ్యక్తి మద్యానికి అలవాటు పడి పనికి వెళ్లకుండా భార్య ను మద్యానికి డబ్బులు ఇవ్వమని వేదిస్తుండే వాడు. శుక్రవారం కూడ భార్యను డబ్బులు అడుగగా, అతని భార్య భూక్యా లక్ష్మి తనవద్ద లేవని చెప్పి పనికి వెళ్ళింది. మృతుడు భూక్యా వీరు కోపంతో క్షణికమైన ఆవేశం లో ఇంట్లో వున్నా గుర్తు తెలియని కలుపు మందు త్రాగి ఆపస్మరక స్థితి కి చేరుకున్నాడు. అతని కుటుంబ సభ్యులు పాల్వంచ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుని భార్య భూక్యా లక్ష్మి పిర్యాదు మేరకు ఏఎస్ఐజి సుధాకర్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు . మృత్తునికి ఇద్దరు పిల్లలు అమ్మాయి





సారక్క, కొడుకు భూక్యా ఈశ్వర్ లు ఉన్నారు. ఇది ఇలా ఉండగా మండల పరిధి లోని ప్రభాత్ నగర్ గ్రామానికి చెందిన పద్దం సరిత( 33) అనే మహిళా మద్యానికి అలవాటు పడి ప్రతి రోజు మద్యం త్రాగుచుండగా ఆమె భర్త పద్దం ముదయ్య రోజు తాగవద్దు అని మృతురాలిని శనివారం రాత్రి మందలించగా కోపం తో పడుకొని, మధ్యరాత్రి సుమారు వంటి గంట ప్రాంతం లో మృతురాలు పిడ్స్ వచ్చినట్లు చేయగా, ముదయ్య లేచి ఏమైంది అన్ని అడుగగా నేను ని పైన కోపం తో ఇంట్లో వున్నా పొలానికి వేసే గుర్తు తెలియని మందు త్రాగానని చెప్పగా, ఆమెను వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోని వచ్చి వైద్యం చేయించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. భర్త పద్దం ముదయ్య పిర్యాదు మేరకు హెడ్ కాన్స్టేబుల్ పి హరి బాబు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## కలెక్టరేట్ లో పని చేస్తున్న డేటా బేస్ ఉద్యోగి గుండెపోటుతో మృతి



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి )** కొత్తగూడెం కలెక్టరేట్ కార్యాలయం లో డేటా బేస్ ఉద్యోగి ఎస్ వి రవి కాంత్ ఆదివారం గుండెపోటు తో మరణించారు. పాల్వంచ పట్టణ పరిధి లోని ఒడ్డుగూడెం మై హోమ్ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారు. ఆదివారం ఒక్కసారిగా ఆయనకు ఛాతి లో నొప్పి రావటం తో ఆసుపత్రి కి తీసుకెలుతుండగా మార్గ మధ్యలో మృతి చెందారు.

## బ్రిడ్జి, సీసీ రోడు కోసం ఎమ్మెల్యే కు వినతిపత్రం



**టేకులపల్లి, డిసెంబర్ 08,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని మాలపల్లి గ్రామస్తులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ముచ్చా సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. మాలపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ మాలపల్లి, దుబ్బ తండకు వచ్చే రహదారి మధ్యలో ఉన్నటువంటి వాగపై 90 సంవత్సరాల ఆ గ్రామంలో నివసిస్తున్న ఇంతవరకు ఏ అధికారి, ఏ నాయకుడు ఇంతవరకు పట్టించుకోలేదని పేద ప్రజల కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్యకు గ్రామస్తులు పడుతున్నటువంటి ఇబ్బందులను, రవాణా రాకపోకలకు సౌకర్యంగాను సీసీ రోడ్లు బ్రిడ్జి నిర్మించాలని వినతిపత్రం అందజేయగా సంబంధిత అధికారులకు తెలిపి త్వరలోనే ఏపిచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే స్పందనకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, మాజీ వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన పాదయాత్ర





**పాల్వంచ, డిసెంబర్08 (ప్రజా జ్యోతి ):** సీతారామ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు సాగునీరు అ ందించాల ని, సేవాలాల్ సేన పాదయాత్ర ఇల్లందు నుండి భద్రాచలం ఐటిడిఏ వరకు జ రుగును, అ ందులో భాగంగా ఈరోజు పాల్వంచలో చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యువసేన జిల్లా అధ్యక్షులు బాణోత్ భరత్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు జరపల పరమేష్ నాయ క్, అ ధ్యక్షత న అంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నినాదాలతో హోరెత్తించారు, ఈ కార్యక్రమంలో పాదయాత్ర నిర్వాహకులు రాష్ట్ర కో కన్వీనర్ బాణావత్ హుస్సేన్ నాయక్, జిల్లా అధ్యక్షులు శివ నాయక్, రాష్ట్ర నాయకులు కృష్ణనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి జరపల లచ్చు నాయక్ , జిల్లా ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్ , జిల్లా కార్యదర్శి ఫుల్ సింగ్ నాయక్ , పాల్వంచ మండల నాయకులు కుమార్ నాయక్ , ప్రశాంత్ నాయక్ , ప్రసాద్ నాయక్, మేఘ్యు నాయక్, తదితరులు సేవలాల్ సేన కార్యకర్తలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు

## అన్నదానానికి భక్తుడు వితరణ



*భద్రాచలం, డిసెంబర్ 8 ప్రజాజ్యోతి:*
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో అన్నదాన నిమిత్తం ఏపీ లోని కృష్ణా జిల్లా పెనమలూరు మండలం పోరంకికి చెందిన శ్రీహరి వంశీ అన్నదానం నిమిత్తం రూ.2,02,232 విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ ఉద్యోగులకు అందజేశారు. అనంతరం అర్చకులు వంశీకి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొండయ్య ను సన్మానించిన మున్నారు కాపు సంఘం నాయకులు



*ములకలపల్లి, డిసెంబర్ 08, ప్రజాజ్యోతి:*
ఎపిజివి ములకలపల్లి బ్యాంకులో గత ఇరవై సంవత్సరాలు దినసరి వేతనంపై పని చేసి శాశ్వత ఉద్యోగులగా జగన్నాధపురం శాఖ కు బదిలీపై వెళ్లిన అలుగుల కొండయ్యను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు పువ్వాల మంగపతి, మండల అధ్యక్షుడు మేకల వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ చాలీ చాలని వేతనంతో 20 సంవత్సరాలుగా విధి నిర్వహణ లో అంకితభావంతో పని చేసిన కొండయ్య శ్రమకు ప్రతిఫలం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అయితా శేషగిరిరావు, గ్రామకమిటి అధ్యక్షుడు బుగ్గారపు సత్యనారాయణ, గ్రామకమిటి ప్రధాన కార్యదర్శి మిరియాల అవినాష్, మాజీ ఉపసర్పంచ్ శనగపాటి అంజి, శనగపాటి రవి, శనగపాటి సీతారాములు, పుష్పాల హనుమంతరావు, పువ్వాల కొండల రావు, పువ్వాల శ్రీనివాసరావు, మిరియాల వెంకన్న, మెడిశెట్టి సూరయ్య, శనగపాటి సుదర్శన్, పసుపులేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా హాబీబ్ అల్లా బేగ్

*లక్ష్మీదేవి పల్లి / డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి):*




తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఫరూక్ అహ్మద్ ఆదేశానుసారం ఆదివారం లక్ష్మీదేవి పల్లి మండలం రైతువేదిక దగ్గర జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల అధికారిగా షేక్ రాజా సాహెబ్ వ్యవహరించారు. ముఖ్య అతిథిలుగా షేక్ సైదులు, సాధిక్ పాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జిల్లా అధ్యక్షుడుగా హాబీబ్ అల్లాబేగ్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ముంతాజ్ ఆలీ, కోశాధికారిగా షేక్ యాకుబ్ లతో పాటు అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎండీ గౌస్ పాషా, ఉపాధ్యక్షులుగా ఎండీ. యాకుబ్ పాషా, జాని మియా, మహిళా ఉపాధ్యక్షురాలుగా రఫీయా సుల్తానా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా షేక్ రెహానా, ముస్తఫా, సుధాకర్, ఖాన్, గౌరవ సలహాదారుడుగా ఎండీ. యాకుబ్ పాషాలను ఎన్నుకున్నారు.

# టిజిఆర్ఎస్ఏ సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు






*ములకలపల్లి డిసెంబర్ 08 ప్రజాజ్యోతి:*
హైదరాబాద్ లోని అశోక హోటల్ లో ఆదివారం జరిగిన తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమావేశానికి జిల్లాకు చెందిన ముప్పై మందికి పైగా రెవిన్యూ శాఖ లోని వివిధ సంఘాలలో పని చేస్తున్న తహశీల్దార్లు నాయబ్ తహశీల్దార్లు ఆర్ ఐ, పాల్గొన్నట్లు అసోసియేషన్ జిల్లా నాయకులు బాదావత్ భద్రు, గండి రాజులు, అంగోతు తారాచంద్, ఆప్కా రమేష్, బాలకృష్ణ, గొందిగోపాలకృష్ణ, భానోతు లక్ష్మణ్ నాయక్ ,లు తెలిపారు. ఈ సమావేశంలో నూతన కమిటి ఎన్నిక తోపాటు రెవిన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై చర్చించినట్లు, వారు తెలిపారు. రెవిన్యూ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కొత్త ఆర్వోఆర్ చట్టం అమలుకు శక్తి వంచన లేకుండా పని చేస్తామని తెలిపారు. త్వరలో టిజిఆర్ఎస్ఏ నూతన రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రామ్ రెడ్డి, రాష్ట్ర జేఏసీ నాయకులు లచ్చిరెడ్డిల నాయకత్వంలో రాష్ట్రంలో ప్రతి జిల్లాలో జిల్లా బాడిలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి రెవిన్యూ ఉద్యోగి సంక్షేమం కోసం ఆవిర్భవించిన ఈ సంఘంలో సబార్డినెట్ నుంచి నాయబ్ తహశీల్దార్ వరకు అందరిని భాగస్వాములను చేస్తూ కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే అతి పెద్ద సంఘంగా టిజీయర్ఎస్ఏ అవిర్భవించబోతున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.

## మతోన్మాద శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జెఐహెచ్ రాష్ట్ర అధ్యక్షులు డా. ఎంకెఎం జఫర్**

*ములకలపల్లి, డిసెంబర్ 08, ప్రజాజ్యోతి:*



ఇటీవలి కాలంలో దేశంలో విద్వేష, మతోన్మాద కార్యకలాపాలు పెరిగి పోతున్నాయని జమాఅతె ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలిద్ ముబష్షిర్ జఫర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ములకలపల్లి మండల పరిధి లోని జగన్నాథపురంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అనాదిగా అన్యోన్యంగా, సామరస్యంగా, సోదరభావంతో జీవిస్తున్న దేశ ప్రజల మధ్య విభజన రేఖలు గీసి, విద్వేషం రెచ్చగొట్టి, ఒకరిపై ఒకర్ని ఉసిగొల్పి రాజకీయ లబ్ది పొందడంకోసం మతోన్మాద పార్టీలు బలంగా ప్రయత్నిస్తున్నాయని, రాజ్యాంగానికి బదులు మనుస్మృతిని దేశంపై రుద్దాలని ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. దేశ ప్రజలు భాజపా కుయుక్తులను అర్ధం చేసుకొని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 1947 కు ముందున్న ప్రార్ధనాలయాల యధాతధ స్థితిని కొనసాగించాలన్న రాజ్యాంగ ఆదేశాన్ని, రిలీజియస్ యాక్ట్ 1991 చట్టాన్ని పాలకులు గౌరవించాలని, తెలియకపోతే భారత రాజ్యాంగాన్ని చదువుకోవాలని డాక్టర్ జఫర్ సూచించారు. సమావేశంలో జెఐహెచ్ రాష్ట్ర కార్యదర్శి నయీముద్దీన్ అహ్మద్ ,సీనియర్ జర్నలిస్టు యండి. ఉస్మాన్ ఖాన్ , హ్యూమన్ రైట్స్ డిపార్ట్ మెంట్ రాష్ట్ర డైరెక్టర్ డా. ఫసిఉల్లా, జబ్బార్ , జిల్లా అధ్యక్షులు ఫారూఖ్ యజ్దానీ, మునీబ్ అహ్మద్ ఖాన్ , షబ్బీర్ , రంజాన్ అలీ, యాఖూబ్ , నసీమా, వాజిద్ , జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## సోయం కృష్ణ ను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పెటేటి



*ములకలపల్లి, డిసెంబర్ 08, ప్రజాజ్యోతి:*
అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఉమ్మడి జగన్నాధపురం పంచాయితీ మాజీ సర్పంచ్ సోయం కృష్ణను ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెటేటి నర్సింహారావు, పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుంజా వెంకటే, కొప్పుల రాంబాబు, భానుకుమార్, ఎండి జహీర్, మడకం శ్రీను, గాదెగోని జగదీష్, బుగ్గారపు సత్యనారాయణ, లావుడ్య రాంబాబు, తావుర్య, వెలకం వెంకట్, గంగపురి సురేష్ పాల్గొన్నారు.

## దమ్మపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా కణితి సత్యనారాయణ



*ములకలపల్లి, డిసెంబర్ 08, ప్రజాజ్యోతి:*
దమ్మపేట మార్కెట్ కమిటీ ఏఎంసి వైస్ చైర్మన్ గా మండలంలోని కొత్తగంగారం గ్రామానికి చెందిన కణితి సత్యనారాయణ కు చోటులభించింది. ఆదివారం దమ్మపేట మండల కేంద్రంలో ని మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన ఏ ఎం సి పాలకవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం లో ఆయన వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల అంజి, పెటేటి నరసింహారావు, కొప్పుల రాంబాబు, భూక్య పత్తిలాల్, సురభి రాజేష్, వాడే శేషగిరి, జూబ్బురి గోపాల్, వగ్గేల విరస్వామి, షేక్ జహీర్, మడకం శ్రీను, కుంజా వెంకట్, గాదెగోని జగదీష్, తదితరులు సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు.

## నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేతను కోల్పోయాం

**కొత్త పిచ్చయ్య అందించిన సేవలు మరువలేనివి–**
**–సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**
**సిపిఐ అధ్వర్యంలో ఘనంగా కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతి**

*పాల్వంచ (రూరల్), డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):*
నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోయామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు, రైతు సంఘం మాజీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, పాండురంగపురం గ్రామంలో ఉన్న పిచ్చయ్య స్మారక స్థూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించి, పూలమాలలు వేసే నివాళి అర్పించారు, అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లడుతూ పాల్వంచ మండలంలో పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు అనలేని కృషి చేస్తూ రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శిగా అందించిన సేవలు మరువలేనివి అని ఆయన సేవలను స్మరించుకున్నారు, సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం అనునిత్యం శ్రమించే వాడని, పాలు గ్రామాల ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమాల వైపు మళ్లించి పార్టీ, రైతు సంఘం విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని కొనియాడారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ నిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్మించాలని తద్వారా పాల్వంచ ప్రాంతంలో సిపీఐని అగ్రస్థానంలో నిలపాలని కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాస్ రావు, నరహరి నాగేశ్వరరావు, ముత్యాల కిరణ్ కుమార్, మనేం వెంకన్న, జకరయ్య, లింగేశ్వర్, కొంగర అప్పారావు, ఇరుకుల పాటి సుధాకర్, నెల్లూరు సతీష్, సత్యనారయణ, ఎర్రగడ్డ ప్రభాకర్, కాసీం, లాల్ పాషా, పిచ్చయ్య కుమారుడు కొత్త సురేష్, సతీమణి సులోచన, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.